ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కౌటిల్య ఆర్థిక సదస్సు మూడవ సంచిక ఈరోజు నుంచి ఈనెల 6 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది.
2. అంతర్జాతీయ ఇంధన సామర్థ్య కేంద్రంలో భారత్ చేరేందుకు వీలుగా ఒక ఒప్పందంపై సంతకం చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
3. ఈరోజు గుజరాత్ లోని గాంధీనగర్‌లో - మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పలు ప్రాజెక్టులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు.
4. హర్యానా శాసనసభకు రేపు జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

---------

**PM ECONOMIC CONCLAVE**

కౌటిల్య ఆర్థిక సదస్సు మూడవ సంచిక ఈరోజు నుంచి ఈనెల 6 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగిస్తారు. ఈ సదస్సులో పచ్చదనం, భౌగోళిక ఆర్థిక అభివృద్ధి, సంబంధిత సమస్యల పరిష్కారానికి, విధానపరమైన చర్యలపై దృష్టి సారిస్తారు. దేశ, విదేశాలకు చెందిన మేధావులు, విధాన నిర్ణేతలు – ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై చర్చిస్తారు. ప్రపంచ నలుమూలల నుంచి వక్తలు సదస్సులో పాల్గొంటారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ - ఆర్థిక మంత్రిత్వ శాఖ సమన్వయంతో ఈ సదస్సును నిర్వహిస్తోంది.

- ఎస్ ఎస్ డి

## REV CABINET- ENERGY HUB

అంతర్జాతీయ ఇంధన సామర్థ్య కేంద్రంలో భారత్ చేరేందుకు వీలుగా ఒక ఒప్పందంపై సంతకం చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇంధన సహకారాన్ని పెంపొందించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి కృషి చేసే ప్రపంచ వేదికగా ఇది ఉపయోగపడుతుంది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించేందుకు చేసే ప్రయత్నాలకు కూడా ఇది దోహదపడుతుంది. ఈ హబ్‌లో చేరడం ద్వారా, భారత్ మరింత సుస్థిర భవిష్యత్తు దిశగా పయనిస్తుంది. ఈ ప్రపంచ వేదికలో మన దేశం చేరిక వల్ల ఇంధన భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ - వ్యూహాత్మక ఇంధన పద్ధతులు, వినూత్న విధానాలను భారత్ 16 దేశాలతో పంచుకుంటుంది. ఇంధన-సాంకేతికతలు, విధానాలను ప్రోత్సహించడం ద్వారా వాతావరణ మార్పుల్లో వచ్చే సమస్యలు పరిష్కరించడానికి చేసే ప్రయత్నాలకు మన దేశం కూడా దోహదపడుతుందని వైష్ణవ్ అన్నారు. జులై, 2024 నాటికి, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్‌తో సహా పదహారు దేశాలు ఈ హబ్‌లో చేరాయి.

-ఎన్ ఎస్ డి

## JAISHANKAR – SRILANKA

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు శ్రీలంకలో అధికారికంగా పర్యటిస్తారు. ఈ పర్యటనలో మంత్రి శ్రీలంక నాయకులను కలుసుకుంటారు. పొరుగు దేశాల విధానం, సముద్ర జలాల దృక్పథానికి అనుగుణంగా, పరస్పర ప్రయోజనాల కోసం దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

- ఎన్ ఎస్ డి

**AMIT SHAH – GUJARAT**

ఈరోజు గుజరాత్ లోని గాంధీనగర్‌లో - మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన పలు ప్రాజెక్టులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు. గాంధీనగర్‌లోని మాన్సా పట్టణంలో 421 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తారు. ADC బ్యాంక్ నూరవ వార్షికోత్సవం సందర్భంగా మహాత్మా మందిర్‌లో జరిగే కార్యక్రమంలో కూడా మంత్రి పాల్గొంటారు. అమిత్ షా ఉదయం, ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే ఆసుపత్రిని ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

- ఎన్ ఎస్ డి

**GLOBAL AIR TRAVEL DISRUPTION**

మధ్య ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య విమాన ప్రయాణాలకు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విమానాలు దారి మళ్లించడం లేదా రద్దు అవుతున్నాయి. ముఖ్యంగా లేబనాన్, ఇజ్రాయిల్ కువైట్ లోని విమానాశ్రయాల్లో విమానాల రాకపోకల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా ఇరాన్ గగనతలంలో యూరోపియన్ ఎయిర్ లైన్స్ సర్వీసులు జరపరాదని, యూరోపియన్ యూనియన్ విమాన భద్రతా సంస్థ సలహా జారీ చేసింది. మంగళవారం నాడు ఇజ్రాయిల్ పై ఇరాన్ దాడి జరిపిన దరిమిలా ప్రతి దాడులు చేస్తామని ఇజ్రాయిల్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ సూచన జారీ చేశారు. ఈ సూచన ఈ నెలాఖరు వరకు అమలులో ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో కూడా యూరోపియన్ యూనియన్ విమానాలు ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించరాదని సూచించింది. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరే విమానాలు పశ్చిమాసియా మీదుగా కాకుండా ఇతర మార్గాల్లో ప్రయాణాలు జరుపుతూ, గమ్యస్థానాలు చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

NSD

## MISSION KARMAYOGI WORKSHOP

ఫలితాలు లభించే పరిపాలన కోసం 'రూల్ టు రోల్' మార్పు జరగాలని కేంద్ర సిబ్బంది, ప్రజా పిర్యాధులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కి చెప్పారు. ఈ మార్పు ప్రభుత్వ ఉన్నతాధికారులు తమ నైపుణ్యాలను మెరుగ్గా ఉపయోగించడానికి దోహదం చేస్తుందన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'మిషన్ కర్మయోగి' వర్క్ షాప్‌లో మంత్రి ప్రసంగిస్తూ... సాంప్రదాయ నియమ-ఆధారిత వ్యవస్థ నుండి డైనమిక్, రోల్-బేస్డ్ ఫ్రేమ్‌వర్క్ కు మారుతున్న భారతదేశ పాలనా విధానంలో గణనీయమైన పరివర్తనను ఆయన ప్రముఖంగా తెలియజేశారు.

**NSD**

## VAISHNAW – TELANGANA

తెలంగాణ ప్రభుత్వంలోని ఒక మంత్రి సినీ ప్రముఖులపై చేసిన వ్యాఖ్యలు విస్మయం కలిగిస్తున్నాయని - సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని సూచిస్తున్నాయని ఆరోపించారు. భారతదేశానికి గర్వకారణమైన చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ పార్టీ ఎలా చూస్తుందో ఈ అంశం వల్ల తేటతెల్లమవుతోందని అశ్వనీ వైష్ణవ్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి చర్చలకు తావు లేదని కూడా అన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ వ్యాఖ్యల పట్ల ఎందుకు మౌనం వహిస్తోందని మంత్రి ప్రశ్నించారు.

- ఎన్ ఎస్ డి

## HARYANA ELECTION

హర్యానాలో శాసనసభకు రేపు జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 90 మంది సభ్యుల అసెంబ్లీకి రేపు ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. 930 మంది పురుషులు, 101 మంది మహిళలతో సహా 1 వెయ్యి 31 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 464 మంది స్వతంత్ర అభ్యర్థులున్నారని హర్యానా ఎన్నికల ప్రధానాధికారి పంకజ్ అగర్వాల్ తెలిపారు.

ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. రాష్ట్రంలో 2 కోట్ల 3 లక్షల 54 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 20 వేల 632 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

- ఎన్ ఎస్ డి

## GLOBAL CHESS LEAGUE

గ్లోబల్ చెస్ లీగ్ రెండవ ఎడిషన్ నిన్న లండన్‌లో ప్రారంభమైంది. PBG అలస్కాన్ నైట్స్ - గత ఛాంపియన్లు త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ ను ప్రారంభ రోజున 15-3 పాయింట్లతో ఓడించింది. అలస్కాన్ నైట్స్ 15 పాయింట్లు సాధించగా, డిఫెండింగ్ ఛాంపియన్స్ డ్రా అయిన గేమ్‌లలో 3 పాయింట్లను మాత్రమే సాధించగలిగారు. అమెరికన్ గాంబిట్స్, ఆల్పైన్ SG పైపర్స్ కూడా తమ ప్రారంభ మ్యాచ్‌లలో విజయాలు సాధించారు. మాగ్నస్ కార్ల్ సెన్‌తో గంగా గ్రాండ్ మాస్టర్స్ కు చెందిన విశ్వనాథన్ ఆనంద్ డ్రా చేసుకున్నాడు. అయితే అర్జున్ ఎరిగైసి తన దేశానికి చెందిన R. ప్రజ్ఞానానంద తో డ్రా చేసుకున్నాడు. ఆరు జట్ల చెస్ టోర్నీ ఈ నెల 12న ముగియనుంది.

- ఎన్ ఎస్ డి

### GLOBAL CHESS LEAGUE

In Chess, the second edition of the Global Chess League began in London yesterday. PBG Alaskan Knights started their campaign in style, defeating defending champions Triveni Continental Kings 15-3 on the opening day. Playing with black pieces, the Alaskan Knights collected 15 points, while the defending champions managed only 3 points from drawn games. Nodirbek Abdusattorov, Shakhriyar Mamedyarov, and Nihal Sarin ensured the team's success by winning their respective matches. American Gambits and Alpine SG Pipers also secured victories in their opening matches. In a high-profile contest, Viswanathan Anand of Ganges Grandmasters drew with Alpine SG Pipers' Magnus Carlsen, while Arjun Erigaisi held compatriot R. Praggnanandhaa to a draw in a tight battle. At the Global Chess League, a win with the black pieces earns four points, while a win with white earns three. A draw is worth one point, and a loss

earns no points. Additionally, a team victory is rewarded with three extra points, a draw with one, and a loss with zero. The six-team franchise chess tournament will conclude on 12th of this month.

**AMIT SHAH - GUJARAT**

Union Home Minister Amit Shah will attend launch of several projects of Gandhinagar Municipal Corporation in Gandhinagar today. Mr Shah will also lay the foundation stone for a 421-bed hospital in Mansa town in Gandhinagar. He will also attend an event in Mahatma Mandir to mark the 100th anniversary of ADC Bank. In the morning, Mr Shah will inaugurate a trust-run hospital and will address people.

**JAISHANKAR – SRILANKA**

External Affairs Minister S Jaishankar will be on an official visit to Sri Lanka today. During the visit, he will meet with the Sri Lankan leadership. Ministry of External Affairs said, in keeping with India's Neighbourhood First Policy and SAGAR outlook, the visit emphasizes the shared commitment of the two countries to further deepen the longstanding partnership for mutual benefit.

**PM ECONOMIC CONCLAVE**

Prime Minister Narendra Modi will address the Kautilya Economic Conclave in New Delhi this evening. The third edition of the Kautilya Economic Conclave will be held from today till 6th of October. This year's conclave will focus on themes such as financing the green transition, geo-economic fragmentation and the implications for growth, principles for policy action to preserve resilience among others. Both Indian and international scholars and policy makers will discuss some of the most important issues confronting the Indian economy and economies of the Global South. Speakers from across the world will take part in the conclave. The Kautilya Economic Conclave is being organised by the Institute of Economic Growth in partnership with the Ministry of Finance.

**HARYANA ELECTION**

All arrangements have been made for assembly elections in Haryana. The single phase election will be held for 90-member assembly tomorrow. There are 1,031 candidates in fray which including 930 males and 101 females. Haryana Chief Electoral Officer, Pankaj Agarwal said that among these candidates, 464 are independents. The polling, which will begin at 7 AM, will conclude at 6 PM. The state has more than 2 crore 3 lakh 54 thousand eligible voters. A total of 20,632 polling booths have been set up for smooth conduct of elections.

**REV CABINET- ENERGY HUB**

The Union Cabinet has approved the signing of Letter of Intent enabling India to join the International Energy Efficiency Hub. It is a global platform dedicated to fostering collaboration and promoting energy efficiency worldwide. This move solidifies India's commitment to sustainable development and aligns with its efforts to reduce greenhouse gas emissions. By joining the Hub, India is taking a significant step towards more sustainable future. The country's participation in this global platform will help to accelerate the transition to a low-carbon economy and improve energy security. Briefing media after the meeting, Union Minister of Information and Broadcasting Ashwini Vaishnaw said that this decision will help India gain access to an exclusive 16 nation group sharing strategic energy practices and innovative solutions. He added that as a member of the Hub, India will benefit from opportunities for collaboration with other member states, sharing its own expertise and learning from international best practices. Mr Vaishnaw said that the country will also contribute to global efforts to address climate change by promoting energy-efficient technologies and practices.

**[S/B- Ashwini Vaishnaw]**

**https://x.com/PIB_India/status/1841860861406937423**

As of July, 2024, sixteen countries including Argentina, Australia, Brazil, Canada, China,, France, Germany, Japan, Russia, Saudi Arabia, United States and United Kingdom have joined the Hub

**VAISHNAW - TELANGANA**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw today said the statements by a Minister in the Telangana Government slandering the character of leading film personalities are appalling. He alleged that the statements signify the anti-woman mindset of the Congress. In a social media post, Mr Vaishnaw said it shows how the party views the entertainment industry, which is the pride of India. He added that there is no place for such discourse in society. He alleged that silence of Congress leader Rahul Gandhi and the top Congress leadership shows that they support such remarks.